శ్రీ పొట్టిశ్రీరాముల నెల్లూరు
వార్త

## అట్టహాసంగా జాతిపిత,అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహా ఆవిష్కరణ



**సంగం జనవరి 22 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని తహసిల్దారు కార్యాలయ ప్రాంగణంలో అట్టహాసం జాతిపిత మహాత్మగాంధీ,అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి,నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాద్,ఆర్యవైశ్య ప్రముఖులు రూరల్ అద్యక్షులు కనమర్లపూడి సుబ్రమణి ( సురేష్),సోమిశెట్టి వెంకేటేశ్వర్లు, పేరకం వేణు గోపాల్, మొగుళ్లూరు వెంకట శేషయ్య,తిరివీధి రాధయ్య, తదితరులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు సంగంలో జాతిపిత మహాత్మగాంధీ,అమరజీవి పొట్టి శ్రీ



రాములు విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన ఆర్యవైశ్యులను అభినందిం చారు. అనంతరం ముక్కాల ద్వారకనాద్ మాట్లాడుతు జాతిపిత మహాత్మా గాంధీ,అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం సూ ర్తి దాయకమని అన్నారు.సంగంలో ఇరువురి విగ్రహాలు ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందని ప్రశంసించారు.వారి ఆశయాలతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని అన్నారు.సంగం మండలం వైసిపి నాయకులు జడ్‌పిటిసి రావుల లక్ష్మీ,ఎంపిపి కంతాబత్తిన పద్మా వతమ్మ, గ్రామ సర్పంచ్ నిమ్మల రమణమ్మ, పులగం శంకర్‌రెడ్డి కంతాబత్తిన రఘనాదరెడ్డి, కోట రమ ణారెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు గుళ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్,బాణా శ్రీనివాసులురెడ్డి,మహిళా నాయకురాలు మంజులనాయుడు, గద్దె పెంచలనాయుడు ,సోల్లేటి ప్రభాకర్, ఆత్మకూరు పోన్నూరు హజరత్తయ్య,దోర్నాదుల లక్ష్మణ్,చిన్ని సుధీర్‌బాబు,దోర్నాదుల బాబు,వాయిగుండ్ల మహేశ్వరరావు ,వింజమూరు నాయకులు, చవల సత్యం ,దర్శి సుబ్బారావు,కొండా జయబాబు,కొండ వెంక ట సుధీర్ నాయకులు, సంగం మండలం నాయకులు వేమా మల్లికార్జునరావు,గునుపూడి గిరి,గునుపూడి రా జా, సోమిశెట్టి ప్రభాకర్,దేశి శ్రీరాం, కావలి ఇంద్రనీల్, దుగ్గి అనీల్, కటకం సుబ్రమణ్యం, గ్రంధి గోపి ,జెండాదిబ్బ ఉపసర్పంచ్ గుర్రం నరేష్ , పోన్నూరు రమేష్ ,సోమిశెట్టి శ్రీరాములు,గునుపూడి నరసిం హులు,పెద్ద ఎత్తున ఆర ్యవైశ్య ప్రముఖులు, పలు పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**కందుకూరు,జనవరి22,ప్రభాతవార్త** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థల ఆవరణలో క్రికెట్ పోటీలు ప్రారంభమైయ్యాయి.ఆదివారం కెపిఎల్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రారంభించా రు. అనంతరం క్రీడాకారులతో ఆయన మాట్లాడారు.యువత క్రీడల్లో రానించాలని ఆకాంక్షించారు.టోర్నమెంట్‌లో క్రీడాకారులు విజయం సాధించి రాష్ట్ర,దేశ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనాలని వారిని కోరారు.

## కాలువ నాణ్యతలు పరిశీలించిన విజిలెన్స్ అధికారులు



**ఉలవపాడు,జనవరి22,ప్రభాతవార్త** మండలపరిధిలోని కరేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సైడు కాలువల నాణ్యతపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారిణి డీఈ కె.మహతి తన బృందంతో కలిసి కరే డులో నూతనంగా నిర్మించిన సైడు కాలువల నాణ్యతను పరిశీలించారు. నాణ్యతను పరిశీలించడం కొరకు ఆరు చోట్ల శాంపిల్స్ సేకరించారు. ఆమెతోపాటు ఏఈ అవినాష్‌రెడ్డి,స్థానిక జెఈ నాయబ్‌రసూల్,సచివాలయ సిబ్బంది శివకృష్ణతదితరులు ఉన్నారు.

## పటిష్టమైన బందోబస్తు నడుమ కానిస్టేబుల్ పరీక్షలు

**బుచ్చి జనవరి 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ఆదివారం పట్టిష్టమైన బందోబస్తు నడుమ కానిస్టేబుల్ ఫిల్మనరీ పరీక్షలు నిర్వహించారు.శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్,కృష్ణ చైతన్య కాలేజిలో ఈ పరీక్షలు నిర్వహించారు. అభ్యర్దులు హాల్‌టికెట్లు పరిశీలించా రు, బ్లూటూత్,సెల్‌పోనులు నిషేదించారు.మహిళా అభ్యర్దులను తనిఖి చేసేందుకు ప్రత్యేకంగా మహిళా పోలీ సులను ఏర్పాటు చేశారు.మొత్తం 708 మంది ధరఖాస్తు చేసుకోగా 54 ఆప్‌సెంట్ కాగా రెండు సెంటర్లలతో 654 మంది పరీక్ష వ్రాశారు.ఎస్ఐ వీరప్రతాప్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆదూరుపల్లి విఆర్ఒ మృతి



**చేజర్ల,జనవరి22ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లి విఆర్ఒ లక్ష్మీనారాయణ శనివారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీనారాయణ గత ఏడాది న్నరకాలంగా ఆదూరుపల్లి విఆర్ఒగా పనిచే స్తున్నాడు. ఈయన అనారోగ్యంతో అప్పుడప్పుడు పడిపోతుంటాడు. మద్యానికి బానిస కావడం వలన తన విధులను సక్రమంగా నిర్వహించేవాడు కాదు. గతంలో తహసిల్దార్ రిపోర్టులు అడిగిన సమయంలో తనను వేధిస్తున్నారని , ఇలా వేధిస్తే ఆత్మహత్యే శరణ్యమని ఒ సూసైడ్ నోట్ వ్రాసిచ్చాడని సమాచారం. అప్పటి నుంచి అధికారులు కూడా ఆయన్ను పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఇటీవల కాలంలో ఫిట్స్ వలన ఐదారుసార్లు సచివాలయంలోను, రెవెన్యూ కార్యాలయంలోను పడిపోయాడు . వెంటనే ఆసుపత్రికి వెళ్ళి చికిత్స చేయించారు. ఈనేపథ్యంలో శనివారం రాత్రి 11గంటల సమయంలో మృతిచెందినట్లు తెలిసింది. మర్రిపాడు మండలం నందవరంలోని మృతదేహాన్ని సందర్శించి కుటుంబ ఖర్చులకు గాను ఇన్‌చార్జ్ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్‌కుమార్ , కార్యాలయ సిబ్బంది 10వేల రూపాయలను అందజేశారు.

## విద్యతోపాటు విజ్ఞానాన్నికూడా పెంపొందించుకోవాలి



**బిట్రగుంట,జనవరి22,ప్రభాతవార్త:** విద్యతోపాటు విద్యార్థులు విజ్ఞానాన్నికూడా పెంపొందించుకోవాలని రాష్ట్ర ప్రజారోగ్య వేదిక అద్యక్షుడు,నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల సీనియర్ వైద్యులు డాక్టర్ ఎమ్.వి రమణయ్య చెప్పారు.మండలకేంద్రమైన బోగోలులోని సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో ఆదివారండి.వై.ఎఫ్ఐ మరియు భగత్‌సింగ్ యూత్ ఏర్పాటుచేసిన మినిలైబ్రరిని ఆయన ప్రారంబించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యోగాలకోసం నిర్వహించే ప్రతిభపోటి పరీక్షలకు కేవలం విద్యమాత్రమే సరిపోదని గ్రంధాలయాలలోని పుస్తకపఠనాలద్వారా విజ్ఞానంకూడ పెంపొం దించుకోవాలన్నారు.ప్రతి మనిషి నిరంతరవాద్యార్దని,విజ్ఞానం పెంపొందించుకోవడంలో వయస్సుతో నిమిత్తం లేదన్నారు.విద్యార్దులకోసం మినీలైబ్రరిని ఏర్పాటుచేయడం ప్రశంశనీయమని పేర్కొన్నారు.బోగోలు వైద్యులు డాక్టర్ ఆనంద్‌సాగర్ మాట్లాడుతు కాలానుగుణంగా వస్తున్న మార్పులవలన విద్యార్దులలో గ్రందాలయాలపై ఆశక్తి తగ్గుతుందన్నారు.గ్రందాలయాలలో ఎన్నోతెలియని విషయాలు నిత్యజీవితంలో పనికొస్తాయన్నారు.ఇంకా ఈకార్యక్రమంలో బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అద్యాపకురాలు వేదవతి,రిటైర్ రైల్వే ఆఫీసర్ చిలకపాటి వెంకయ్య,సి.పి.యం మండలకన్వీనర్ తుమ్మలవెంకయ్య,సి.ఐ.టి.యు మండల కార్యదర్శి చల్లా నరహరి,జిల్లా వ్యవసాయ కార్మికసంఘం ఉపాధ్యక్షుడు పి.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపుపై దాడి



**కోవూరు, జనవరి22ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ బండారు మాన్యం ప్రాంతంలో అనధికారికంగా 12 మద్యం సీసాలు కలిగిన ఉన్న ఎస్‌కే అష్రఫ్ ఆలీ అనే వ్యక్తిని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నరహరి పర్యవేక్షణలో అరెస్టు చేశారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో కోవూరు సెబ్ ఎస్సైలు శ్రీధర్, శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంతంగా కానిస్టేబుల్ పరీక్ష

**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల వలన ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా ఎస్పీ విజయరావు వెల్లడించారు. ఆదివారం స్థానిక డికేడబ్ల్యూ కళాశాల, వీఆర్ పీజీ కళాశాల, గీతాంజలి, క్యాబా కళాశాలలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద తీసుకున్న తీసుకున్న భద్రతా చర్యలు, అనుసరించవలసిన నిబంధనలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలులో ఉందని, ఎవరు గుంపులుగా ఉండకూడదన్నారు. అధికారులకు వారికి కేటాయించిన ఉద్యోగంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రవేశ ద్వారం వద్ద సిబ్బంది అభ్యర్థుల తల్లిదండ్రులు, బంధువులు, ప్రెస్ అండ్ మీడియా ప్రతినిధులతో సహా ఇతరులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించకూడదని తెలిపారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థులు, సిబ్బందిని వారి హాల్‌టిక్కెట్లు, ఐడి కార్డులను సరి చూసుకున్న తరువాత మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షా ప్రారంభం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రం నుంచి బయటకు రావడానికి వీలు లేకుండా చేశామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహా పరీక్షా కేంద్రం లోపలకు ఇతర వ్యక్తులను అనుమతించలేదని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీసు అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించడంతో సిబ్బందిని, అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.



# టీడీపీ ప్రభుత్వ హయాంలోనే బారాషహీద్ దర్గా అభివృద్ధి




**నెల్లూరుటౌన్, జనవరి 22, ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో బారాషహీద్ దర్గాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నగర మేయర్ అబ్దుల్ అజీజ్ సుమారు రూ.10 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి బాషా సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మైనారిటీ విభాగం నాయకులు, కార్యకర్తలు దర్గా ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులు అడ్డగోలుగా ఉన్నాయని నిరసన వ్యక్తం చేశారు. దర్గా ప్రాంగణంతో పాటు స్వర్ణాల చెరువు ఘాటు తదితర ప్రాంతాల్లోని పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో సాబీర్‌ఖాన్ మాట్లాడుతూ బారాషహీద్ దర్గా రాబోయే 30 సంవత్సరాల వరకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులకు బ్లూ ప్రింట్ అప్పటి మేయర్ అబ్దుల్ అజీజ్ ఒక నమూనా నగరపాలక సంస్థ కార్యాలయంలో భద్రపరచి ఉందని, ఇందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కార్యకర్తల జేబులు నింపేందుకు అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టడం సరి కాదన్నారు. బారాషహీద్ దర్గాలో సెక్యూరిటీ కొరత, పారిశుధ్య సమస్య ఉందని స్వర్ణాల చెరువు ఘాట్‌లో భక్తులు, పర్యాటకులు తిరిగే పరిస్థితి లేదని ఆరోపించారు. మసీదు నిర్మాణం వదిలి గదులు కట్టడంలో పాలకుల ఆంతర్యం ఏమిటో తెలు స్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి హయాద్‌బాబా మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి బారాషహీద్ దర్గా అభివృద్ధి అంటే మత గురువులను తీసుకొనివచ్చి రాజకీయాలు చేయడం కాదని, అభివృద్ధి అంటే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చూపిందేనన్నారు. మతాలు, కులాలతో రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగిస్తోందని అప్పుడు బారాషహీద్ దర్గా అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కనపర్తి గంగాధర్, ఆశిక్ అలీఖాన్, అస్లాం, రసూల్ సత్తార్, అఫ్జల్, రబ్బానీ, ఇమ్రాన్‌సుఖాని, బషీర్, సుబ్రహ్మణ్యం, శేషుప్రసాద్, సల్మాన్, ఇలియాజ్, మునాఫ్, జహీర్, ఇమ్రాన్, మున్నా పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు



**ఆత్మకూరు,జనవరి22ప్రభాతవార్త:** రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసి వారి అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం బట్టేపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతుల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని అందుకోసమే ఇలాంటి భవనాలు ప్రారంభించి వారికి అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. నగదు అవసరమైన రైతులకు తమ బంగారం తాకట్టు పెట్టుకొని రుణాలు పొందేందుకు స్ట్రాంగ్‌రూంను ఏర్పాటు చేయడం వలన వారికి అవసరమైన నగదు అందుబాటులోకి వచ్చి మరింత అభివృద్ధిలోకి వస్తారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్షల కోట్ల అభివృద్ధి చేస్తున్నారని , నియోజకవర్గంలో అభివృది ్ధని కాంక్షించి అవసరమైన పనులు చేసేందుకు ఈ ఎడిఎఫ్ ద్వారా ప్రయత్నిస్తున్నారన్నారు .పారిశ్రామికంగా అత్యున్నతస్థాయిలో ఉండి నియోజక వర్గంలోని తమ గ్రామాలపై మమకారం ఉన్న వారందరిని తమ ఎడిఎఫ్ ద్వారా భాగస్వాములను చేసి గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారన్నారు. అనంతరం బట్టేపాడులో నిర్మాణంలో ఉన్నసచివా ల యం, రైతుభరోసాకంఏద్రాలను పరిశీలించి అధికారు లకు, ప్రజా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. నల్లపురెడ్డిపల్లి గ్రామస్తులు 57మందికి తమకు జగనన్నలేఅవుట్లలో గృహాలు మంజూరు చేసి ఉన్నారని , నిర్మాణాలు చేసుకొనకపోవడంతో వాటిని రద్దుచేసినట్లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే గృహనిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించి గ్రామస్తులకు తెలియజేయాలని ఆదేశించారు.వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు , అభిమానులు పాల్గొన్నారు .

## పేదవారు ఉన్నచోట అభివృద్ధి చేశాం

**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** తాను గతంలో మేయర్‌గా ఉన్నప్పుడు ఎక్కడ పేదవారు ఉంటే ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేశామని, పెద్ద పెద్ద భవంతులు ఉన్నచోట అభివృద్ధి చేయలేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం దొరతోపు కాలనీలో టీడీపీ నేత జావీద్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అబ్దుల్ అజీజ్ బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరతోపు కాలనీని ఏంతగానో అభివృద్ధి చేశానని కాని ఒక్క శిలాఫలకం కూడా వేసుకోలేదని, అదే శ్రీధర్‌రెడ్డి అయితే ఈ పాటికి పది శిలాఫ లకాలు వేసే వాడన్నారు. శ్రీధర్‌రెడ్డి బుడబుక్కల వేషాలతో మీ ఇంటికి వస్తాడని, అతను అబద్ధాలలో నంబర్-1 అని, పేదవారి పేర్లు చెప్పి పెన్నానది చుట్టుపక్కల ఉన్న 38 ఎకరాలను దోచేశాడన్నారు. అక్రమ లేఅవుట్‌లు వేయడంలో, అక్రమ కమిషన్లు తీసుకుని కాంట్రాక్ట్‌లు ఇవ్వడంలో, పంచభూతాలను దోచుకోవడంలో రూరల్ ఎమ్మెల్యే సిద్ధహస్తుడన్నారు. ఓటు వేయాల్సింది ఇళ్ళ చుట్టూ తిరిగే వారికి కాదని, ప్రజాసేవ ఎవరు చేయగలరో, మీకు ఎవరు మంచి చేయగలరో మనసుతో ఆలోచించి ఓటు వేయాలని అబ్దుల్ అన్నారు. అందరూ సంతోషంగ పండుగ చేసుకోవాలని, టీడీపీ హయాంలో సంక్రాంతి కానుక ఇవ్వకుండా కల్తీసారా అమ్ముతున్నారని ఆరోపించారు. జగన్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. జగన్‌కి ఓటు అనే అస్త్రంతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని.రమణయ్య, దొడ్డం నేని. రాజానాయుడు, సాభిర్‌ఖాన్, జలదంకి.సుధాకర్, జానకిరామయ్య, నాగేంద్ర, కోవూరు.మధు, మేకల.అనిల్, ఫిరోజ్, రాజా తదితరులు పాల్గొన్నారు.




# తాళ్ళూరులో గడప,గడపకు మన ప్రభుత్వం

**బిట్రగుంట,జనవరి22,ప్రభాతవార్త:** బోగోలు మండలం తాళ్ళూరు గ్రామంలో ఆదివారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం జరిగిం ది. ఈకార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్ళి మూడు సంవత్సరాలలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పదకాలగూర్చి లబ్ధిదారులకు వివరించారు.ఈ సందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతు నియోజకవర్గంలో 82రోజులుగ చేపడుతున్న ఈకార్యక్రమానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ఎక్కడికి వెళ్ళినా ఆప్యాయంగ పలకరిస్తు మరోసారి ముఖ్యమంత్రి జగనన్నకు తాము అండగవుంటామని బరోస ఇస్తున్నారన్నా రు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీ కన్వీనర్ మద్ది బోయిన వీరరఘు, ఎం.పి.టి.సి సభ్యు డు ఎ.కె సందర్ రాజు పార్టీ నేతలు సుంకే మా ల్యాద్రి,అమిరిశెట్టి శ్రీనివా సులు,మేకల శ్రీనివాసులు గందూరి శ్రీనివాసులు,మండల,గ్రామ నేతల తో పాటు ఎం.పి.డి.ఒ ఆర్ గోవిం దరావు,సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## ధనుంజయరెడ్డి చొరవతో పార్టీ బలోపేతం



**సీతారామపురం జనవరి 22 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజవకర్గంలోని వైసిపిలో నెలకొన్న వర్గవిబేదాలను తొలగించి పార్టీని బలోపేతం చేయడం నియోజకవర్గ పరి శీలకుడు కొడవలూరు ధనుంజయరెడ్డితోనే సాధ్యమౌతుందని రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పి.సి అల్లూరు రాజు ,మాజీ జడ్పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి పేర్కున్నారు.ఆది వారం వారు విలేకర్లతో మాట్లాడుతు పార్టీ అది ష్టానంతోపాటు జిల్లా అద్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో ప్రస్తుతం నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన అసమ్మతి నేతలతో నియోజకవర్గ పరిశీలకులు అంతరంగిక చర్చలు జరుపుతు అందర్ని పార్టీకి లోబడి ఉండేలా ఏకతాటిపైకి తీసుకొని రావడానికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. వైసిపి నాయకులు అబ్బిరెడ్డి, మండ్లా వెంకటేశ్వర్లు,వాడకుప్ప వెంకటయ్య,ఆర్ళ్ల దస్తగిరి, తదితరులు పాల్గోన్నారు.

## పిఎల్‌రావు మాతృమూర్తి మృతికి నివాళులు



**ఇందుకూరుపేట జనవరి 22 ప్రభాతవార్త** టిడిపి నాయకులు పిఎల్‌రావు తల్లి పార్థీవ దేహానికి నెల్లూరు నగర అద్యక్షులు ధర్మవరం సుబ్బారావు పలువురు టిడిపి నా యకులు నివాళులర్పించారు.నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ బి.సి ముదిరాజ్ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పి.ఎల్ రావు మాతృమూర్తి పల్లికొండ రామసుబ్బమ్మ కీర్తిశేషులయ్యారు. మైపాడులో వారి స్వగృహానికి వెళ్లి బౌతిక దేహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. టిడిపి నాయకులు కంచి మల్లికార్జునరెడ్డి, ధర్మవరం గణేష్‌కుమార్,ఈ సందర్భంగా మా ట్లాడుతు పి.ఎల్.రావు తమకు ఎంతో అత్యంత ఆప్తులని వారి మాతృమూర్తి లేకపోవడం చాలా భాదా కరమని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతికలగాలని వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.

## సురక్షిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలి



**కందుకూరు,జనవరి 22,ప్రభాతవార్త** సురక్షిత సమాజం,సమాజ హితం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయా లని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ నెల్లూరు ప్రాంత భౌదిక్ పుట్టా శేషు పిలుపునిచ్చారు.ఆదివారం కందు కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆర్‌ఎస్‌ఎస్ కందుకూరు శాఖ ఏర్పాటు చేసిన ఖండసాంఘిక్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.విప్పగుంట వెంకట లక్ష్మీ శ్రీకాంతా రావు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఈకార్యక్రమంలో ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలనిహితవు పలికారు.పిల్లలను సంస్కార వంతు లుగా,మనసున్న మనుషులుగా తీర్చిదిద్దాలని ఇందుకు ప్రతీ చోటా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నా రు.ప్ర స్తుతం సమాజంలో విపరీత ధోరణలు,పరిణా మా లు,విచ్ఛిన్నకర సంఘటనలు దేశ భద్రతకు ప్రమాదంగా మారిందన్నారు.ఇందుకోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి బావి తరాల భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దే విధంగా ప్రయత్నించాలని కోరారు.పిల్లల్లో సంస్కారం ఉన్నప్పు డే ధర్మం,దేశం పట్ల అవగాహన కలుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున,తిరుమలరావు,సిహెచ్.సత్యనారాయణ,స్థానిక స్వయం సేవకులు పాల్గొన్నారు.

## ప్రారంభించిన రూట్ లోనే బస్సును నడపండి

**చేజర్ల,జనవరి22ప్రభాతవార్త:**ఆత్మకూరు డిపో నుంచి బెంగుళూరు వరకు ఓబస్సును ఆర్టీసి అధికారులు ప్రారంభించి సుమారు ఆరు నెలలైంది. అయితే చేజర్ల నుంచి ఆదూరుపల్లి, కలువాయి మీదుగా రెండుమూడు నెలలపాటు బస్సును నడిపారు. తిరిగి చేజర్ల నుంచి కోటితీర్థం మీదుగా బస్ రూట్ ను మళ్ళించారు. ఆదూరుపల్లిమీదుగా నడిపితే సుమారు 20గ్రామాల వరకు అదనంగా కలిసే అవకాశం ఉంది. ఆదూరుపల్లి కూడలి కావడంతో కలువాయిమండలంలోని దాచూరు, దాసరపల్లి ,పెరంకొండ , ఎన్‌వికండ్రిక, ఆర్‌వై పాళెం, వావిలేరు గ్రామాల నుంచి కూడా ప్రజలు ఆదూరుపల్లికి చేరుకొని బెంగుళూరు వెళ్ళే అవకాశం ఉండేది . బస్సు రూట్ మళ్ళించడం వలన ఈ ప్రాంతంలో ఉన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లు, వారి కుటుంబ సభ్యులు నెల్లూరుకు వెళ్ళి బెంగుళూరు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆర్టీసి అధికారులు పునరాలోచించి బస్సును ఆదూరుపల్లి , చింతలాత్మకూరు, కలువాయిల మీదుగా నడపాలని ఈ ప్రాంత ప్రయాణీకులు కోరుతున్నారు .

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ఐఎంఎ డాక్టర్లు



**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లోని శ్రీపొట్టిశ్రీరాములు మున్సిపల్ ఉన్నతపాఠశాల ఆవరణంలో సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఐఎంఎ అద్యక్షులు డాక్టర్ బి.సతీష్ ప్రారంభించారు. ఈ శిబిరంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నెల్లూరు, కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ కామంచి సుబ్బారావు, డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ఉమాచంద్‌లు ఈ శిబిరంలో పాల్గొని పేదలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. షుగర్ పరీక్షలు, బి.పి, రక్తశాతం, బ్లడ్‌గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగ జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ ఉమాచంద్‌లు మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ ఏర్పాటు చేసిన 2వ వైద్యశిబిరంలో పేదలకు షుగర్‌వ్యాధిపై, గుండెవ్యాధులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్యశిబిరా లను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజ్ఞాన కేంద్రం కామయ్య, దాత ఎం క్రిష్ణకిషోర్, పాఠశాల పేరెంట్స్ కమిటి అద్యక్షురాలు జ్యోతి, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అద్యక్షుడు గంగపట్నం సురేంద్ర, సభ్యులు ఎం అజిత్‌బాబు, జానకిరామ్, కళ్యాణి, జనవిజ్ఞానవేదిక అద్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ఆకుల రమణయ్య, నారాయణ, షేక్.ఖాదర్‌బాషా, హరినాథ్, యంవియన్ ప్రసాదరావు, డ్యాన్స్ మాస్టర్ ముత్తంశెట్టి ఉమామహేశ్వరరావు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు రాపూరమ్మ ఆలయ కుంభాబిషేకం



**రాపూరు, జనవరి 22 ప్రభాతవార్త** రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లి ఆలయ కుంభాభిషేకం ఫిబ్రవరి 16,17,18 తెదిలలో మూడు రోజుల పాటు నిర్వహించాలని ఆలయ కమిటీ, గ్రామ పెద్దల సమావేశంలో తీర్మానించారు.ఆదివారం అమ్మవారిఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సమావేశమై వేదపండితులతో చర్చించి ఈ మేరకుతీర్మాణం చేశారు. గత ఎడాదిలో అమ్మవారి ఆలయానికి మరమత్తుల నిమిత్తం ఆలయాన్ని మూసి వేశారు. అనంతరంమరమత్తులు నిర్వహించి, ఎంతో సుందరంగా ఆలయాన్ని పునర్‌నిర్మించారు. ఈ సందర్బంగా ఆలయానికి మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి కుంబాభిషేకం నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు గ్రామ ప్రజలు సహకరించి అర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఇందుకు స్పందించిన కోత్తపేటకు చెందిన ఆరోగ్య శాఖ ఉద్యోగి కలిమిలివాసుదేవరావు వెంటనే రూ. 10,116 ల విరాళాన్ని కమిటీ సభ్యులకు ఆందజేశారు.

## ఆగ్నిప్రమాదంలో రూ. 2లక్షల సామాగ్రీ దగ్ధం



**రాపూరు, జనవరి 22 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో ఆదివారం ఉదయం ఒక దుకాణంలో జరిగిన ఆగ్ని ప్రమాదంలో రూ.3 లక్షలనష్టం వాటిల్లినట్లు భాదితురాలు తెలిపింది. ఆదివారం ఉదయం ఒక హోల్ సెల్ దుకాణం పైన వున్న కరంటు వైర్లు షార్ట్‌షర్క్యూట్ కావడంతో వైర్లు కాలి లోపల వున్న సామగ్రీ ధగ్ధం అయ్యింది. దుకాణం లోనుండి పోగలు రావడం గుర్తించినపక్కనే వున్న దుకాణదారులు ఆగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించడంతో ఆగ్నిమాపక సిబ్బంది దుకాణం వద్దకు చేరుకోని మంటలను ఆర్పి వేశారు.

## సంక్షేమపధకాలకు కరెంటు యూనిట్లు లింకు చేయడం సరికాదు



**బుచ్చి జనవరి 22 ప్రభాతవార్త** సంక్షేమపధకాలకు కరెంటు యూనిట్లు లింకు చేయడం సరికాదని ప్రజలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.ఫిబ్రవరి వెళ్లిన వెంటనే మార్చి మొదటి వారం నుండి ఎండలు ప్రారంభమౌతాయంటనే ప్రజలు హడలిపోతున్నారు. ప్రస్తుతం రోజువారి 5 వందలు కూలీ తెచ్చుకునే వారు కూడా ఎండలు తట్టుకోలేక ఇన్‌స్టాల్‌మెంట్ లో కూలర్లు,ఏసిలు తెచ్చుకుంటున్నారు. వారికి కరెంటు బిల్లులు ఎండకాలం ఎక్కువ వస్తాయి.అందువల్ల ప్రజలు హడలిపోతున్నారు.గతంలో ఇటువంటి విధానం ఎప్పుడు లేదని ప్రజలు వాపోతున్నారు.ప్రస్తుతం ఇంట్లో ఏ వస్తువు అయినా కరెంటుతో పనిచేసేదే ఈ విషయం అందరికి విధితమే.ప్రతి ఇంట్లో కలర్ టి.వి,ఫ్రిజ్, మూడు ప్యాన్లు,4 లైట్లు,వాషింగ్ మిషన్,మిక్సి ఇవ్వన్ని ఉంటాయి.ఇవ్వన్ని కలిపితే 70 వేల కన్నా ఎక్కువ చేయవు .అంతమాత్రనా వారు కోటీశ్వర్లు కాదు. ప్రస్తుతం ప్రభుత్వం కరెంటు యూనిట్లకు సంక్షేమపధకాలు లింకు చేసి తీసి వేయడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. పాలకులు స్పందించి సంక్షేమపధకాలకు కరెంటు యూనిట్లు లింకు చేసే విధానాన్ని తీసి వేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఏరియా వైద్యశాల సూపరిండెంటెంట్ డాక్టర్ కామంచికి సత్కారం



**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** కావలి ఏరియా వైద్యశాల సూపరిండెంటెంట్ ప్రముఖ గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ కామంచి సుబ్బారావును సంయుక్త సేవాసంస్థ ఆదివారం ఘనంగా సత్కరించింది. కావలి పట్టణంలోని శ్రీపొట్టిశ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం అనంతరం వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ కామంచి సుబ్బారావును నిర్వాహకులు దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. ఆయన చేస్తున్న వైద్యసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, జెవివి అద్యక్షులు వెంకటేశ్వర్లు, పి.జానకిరామ్, కళ్యాణి, ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పరీక్షలకు 4172 మంది





**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** ఏ.పి.ఎస్.ఎల్.పి.ఆర్.బి కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి ఆదివారం కావలి పట్టణంలో 7సెంటర్లు, ఆర్.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు సంబంధించి కావలి ప్రాంతంలో 8 సెంటర్లకుగాను 4420 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలకు మాత్రం 4172 మంది హాజరయ్యారు. కావలి డీఎస్పీ వెంకటరమణ పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరిగాయి. పరీక్షాకేంద్రాలలో డీఎస్పీ వెంకటరమణ నేతృత్వంలో విద్యార్థులను నఖశిఖపర్యంతం తనిఖీలు నిర్వహించి పరీక్షలకు అనుమతించారు. ప్రతి సెంటర్‌లో పోలీసులు భారీబందోబస్తు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టారు. కావలి పట్టణంలో విట్స్, వెక్ ఇంజనీరింగ్ కళాశాలలో, జవహర్‌భారతి డిగ్రీ జూనియర్ కళాశాలలో, శ్రీనివాస జూనియర్ కళాశాల, శ్రీసాయి జూనియర్ కళాశాల, విశ్వశాంతి ఇంగ్లీషుమీడియం పాఠశాల, కడనూతల లోని ఆర్.యస్,ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షకేంద్రాలు నిర్వహించారు. ఈ 8 పరీక్షాకేంద్రాలవద్ద పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

# అంబేడ్కర్ ఆశయాల బాటలో అందరం పయనిద్దాం



**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** ఎస్సీలంతా ఏకమైతేనే ప్రయోజనాలు ఒనకూరుతాయని రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ మారుపూడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. కావలి ఏంపిడిఓ కార్యాలయ ఆవరణంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రకు సంబంధించి "సంఘం శరణం గచ్ఛామి" నాటిక ప్రదర్శించారు. ఎస్సీ నేతలు దాసరి బాలక్రిష్ణ, గంధం ప్రసన్నాంజనేయులు, ఆర్‌విడియస్ వెంకటేశ్వర్లు, గట్టుపల్లి సింహాద్రిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ మారుపూడి విక్టర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అందరం కలిసికట్టుగా పోరాడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఆశయాలను సాధిద్దామన్నారు. సమాజంలో అందరూ సమానమని దిశానిర్దేశాన్ని చూపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ అని అన్నారు. జాతులుగా విడిపోతే అంతా శూన్యమేనన్నారు. ఎస్సీలందరూ ఒకే త్రాటిపై నిలబడి కలిసి పోరాడితే సమాజంలో గౌరవమర్యాదలు దక్కుతాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ అని అన్నారు. ఆయన గురించి ముందు తెలుసుకోవాలన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ భార్య పిడకలు చేసి అమ్ముకుని తద్వారా వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించిందన్నారు. రాజ్యాంగ పరిషత్‌లోకి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్‌ని రానీయకుండా ఎంతోమంది అడ్డుకున్నారన్నారు. ఆయన ఒక కులానికో, మతానికో సంబంధించిన వ్యక్తి కాదన్నారు. ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వక్తి అంబేడ్కర్ అని అన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కులు కల్పించారన్నారు. సంఘం శరణం గచ్ఛామి నాటికను ప్రదర్శించడం ఎంతో అభినందనీయమన్నారు. కులంతో, మతంతో, పార్టీలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందచేయాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాపితంగా గర్వించదగిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను అందరం కొనసాగిద్దామన్నారు. ఆయన గొప్పతనాన్ని భావితరాలకు తెలియచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అంబేడ్కర్ ఆశయాల అడుగుజాడల్లో నడుస్తున్నారన్నారు. రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను దుశ్శా లువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్‌డిఓ సేనానాయక్, ఎఎంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, రూరల్ సిఐ రాజేష్, తహసీల్దారు కె.మాధవరెడ్డి, ఎంపిడిఓ అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, వైసిపి నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తొలుత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం శరణం గచ్ఛామి నాటిక అందరిని ఆకర్షించింది.

# దోచుకోవడం...దాచుకోవడం తప్ప ప్రజల సమస్యలు ఎమ్మెల్యేకు పట్టవా...

కావలి, జనవరి 22 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి దోచుకోవడం... దాచుకోవడం తప్ప కావలి ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని టిడిపి కావలి నయోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. కావలి పట్టణ 16వ వార్డు బాలక్రిష్ణారెడ్డి నగర్‌లో ఆదివారం ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అంటూ కరపత్రాలు అందచేసి వైసిపి అరాచకపాలనపై అవగాహన కల్పించారు. బాలక్రిష్ణారెడ్డి నగర్‌లోని ప్రజలు సమస్యల వలయంలో చిక్కుకుని ఉన్నామని మాలేపాటికి మొరపెట్టుకున్నారు. రోడ్లు, డ్రైనేజి సమస్యలను, దోమల సమస్యలపై ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్బంగా మాలేపాటి మాట్లాడారు. బాలక్రిష్ణారెడ్డి నగర్ ప్రాంతంలో పేదప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారన్నారు. ఈ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం అత్యంత దుర్మార్గ మన్నారు. ఆయన వారిపై తీవ్రస్థాయిలో మండిపడారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాలక్రిష్ణారెడ్డి నగర్‌ను సందర్శించి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ఒక్కసారికూడా రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. రానున్న తెలుగుదేశం పాలనలో బాలక్రిష్ణారెడ్డి నగర్‌ను అన్ని రంగాలలో అభివృద్ధిచేసి చూపిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రజలకు రాష్ట్రంలో ఈ జగన్‌రెడ్డి పాలన, కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పనితీరు బాగా అర్థమైపోయిందన్నారు. దీంతో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ పర్యటనలో మాలేపాటి వృద్ధులకు పాదనమస్కారాలు చేయడం, చిన్నారులకు చాక్లెట్లు ఇవ్వడం అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, కుందుర్తి కిరణ్‌కుమార్, కావేటి చిన్నకోటయ్య, కమ్మిశెట్టి రమణయ్య, యిగుటూరు మాల్యాద్రి, మంచాల ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, వెంకటేశ్వర్లు నాయుడు, అమరజ్యోతి, శ్రీదేవి, గొట్టిపాటి కొండపనాయుడు, నలమోతు శ్రీనివాసులు, పసుపులేటి చంద్రశేఖర్, కోసూరు సురేష్, షేక్ బాబ్జి, షేక్ కాలేషా, అద్దంకి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి రమణయ్య, మౌలాలి, వెంకట్రావు, గొట్టిపాటి రాము, పఠాన్ అమీర్‌ఖాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## జనసేనలో యువత భారీగా చేరిక



**నెల్లూరు,జనవరి22 ప్రభాతవార్త-విద్య** ఆదివారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి మనుక్రాంత్ చెన్నారెడ్డి పార్టీ కండుగా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై నేడు నగరానికి చెందిన 100మందికి పైగా యువత పార్టీలో చేరటం సంతోషదాయకమన్నారు. వైకాపా కుటిల రాజకీయాలు ప్రతి కుటుంబానికి తెలిసేలా రానున్న రోజుల్లో తమ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రభుత్వవైఫల్యం పేరుతో యాత్రను సాగించనున్నామన్నారు. ఈ చేరికలు గొప్ప మార్పుకి సంకేతమన్నారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు నగరంలోని యువత తమ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.మున్వర్, నాయకులు మాబాషా ఆధ్వర్యంలో పార్టీలో చేరటం జరిగిందన్నారు. నిరంకుశ పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలపి ఆయన కోరారు. రానున్న ఎన్నికలు రాష్ట్రాభివృద్ధికి ఎంతో కీలకమని, తమ అదినేత పవన్‌కళ్యాణ్‌ను అందరూ ఆదరించాలన్నారు. పార్టీలో చేరి, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం దక్కుతుందని, స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అల్తాఫ్, శ్రీధర్, మాభాషా, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దౌర్జన్యంగ పొలాల్లో మోటార్‌ని ధ్వంసంచేశారు

**బిట్రగుంట,జనవరి22,ప్రభాతవార్త:**బోగోలు మండలం జువ్వలదిన్నె దళితవాడకు చెందిన దుగ్గిరాల పెనుగొండయ్య,శ్రీదేవమ్మలకు చెందిన పొలంలో పిడుగు శీనయ్య ఆయన బందువులు దౌర్జన్యంగ తమ పొలంలోని విద్యుత్ మోటార్‌ని ధ్వంసంచేసి అక్రమంగా కాలువతవ్వి తీవ్రంగా నష్టపరచారని బాదితులు పెనుగొండయ్య, శ్రీదేవమ్మలు బిట్రగుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.గతంతో రెండుసార్లుకూడా అక్రమంగా కాలువతవ్వి నష్టపరుస్తుంటే తాము కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి దగ్గరకు వెళ్ళి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొచ్చామని అయినప్పటికి కోర్టు ఉత్వర్వులు ఉల్లంగించి దౌర్జన్యంగ తమపొలంలోకి జొరబడడాన్ని తీవ్రంగ పరిగణించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తిచేశారు.

## ఐక్యతతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



**రాపూరు, జనవరి 22 ప్రభాతవార్త** రాష్టంలోని దళితులైతా ఏకమై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని మాజీ మంత్రి పరసా రత్నం కోరారు.ఆదివారం రాపూరులో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ సెల్ లోని ప్రతి కార్యకర్త గ్రామాలలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకువెల్లి తెలుగుదేశం పార్టీ విజయానికికృషి చేయాలని కోరారు. దళితుల అభివృద్ధి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారంలో వున్నప్పుడు మాత్రమే జరిగిందని ఆయన చెప్పారు.

వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో60 వేలకు పైగా దళితుల ఓట్లు వున్నట్లు, ఈ పర్యాయం దళితులందరూ ఏకమై తెలుగుదేశం పార్టీని గెలిపించాలనికోరారు.ఇందుకోసం ప్రతి టిడిపి కార్యకర్త ఒక సైనికుడై పోరాడలన్నారు. ఈ సందర్బంగా కంభాలపల్లి పంచాయితీలోనిసెల్లటూరు గ్రామానికి చెందిన మహిళలకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, కోండ్లపూడి రాఘవ రెడ్డి,తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ,మండల మహిళా ఆధ్యక్షురాలు వెంకటరమణమ్మ, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## యంపిపి కొండమ్మకు త్రుటిలో తప్పిన ప్రమాదం



కావలి రూరల్, జనవరి 22 ప్రభాతవార్తకావలి మండల పరిషత్ అధ్యక్షురాలు అలూరి కొండమ్మ ఆదివారం తన భర్తతో కలిసి కారులో కావలి నుండి చిన్నలాటరపికి వెళుతుండగా కావలి మండలం కొత్తపల్లి వద్ద కారు అదుపు తప్పి పల్టిలు కొట్టుకుంటూ పొలాల్లోకి దూసుకెళ్లింది. ఎటువంటి ప్రాణాపాయం లేకుండా స్వల్ప గాయాలతో ఎంపిపి దంపతులు బయటపడ్డారు. విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి యంపిపి దంపతులను ఫోనులో పరామర్శించి వారి యోగక్షేమాలను తెలుసుకోవడం జరిగింది.

## మండల సచివాలయాల కన్వీనర్‌గా అక్కలరెడ్డి అంకిరెడ్డి



**అనంతసాగరం, జనవరి 22 ప్రభాతవార్త:** మండలంలోని 16సచివాలయాలకు గ్రామ కన్వీనర్లుగా ముగ్గురుని డిసెంబర్లో నియమించిన విషయం తెలిసిందే. గ్రామ కన్వీనర్లకు గృహ సారధులకు పర్యవేక్షణగా మండల సచివాలయ కన్వీనర్‌ను నియమించాలని అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశం కల్పిం చిన ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్, జడ్పీటిసి సభ్యు లు రాపూరు వెంకటసుబ్బారెడ్డి , జిల్లా వైకాపా సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి కి అం కిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా అంకిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని సచివాలయాలు ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామ కన్వీనర్లతో చర్చించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి పదవిపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాంతంగా కానిస్టేబుల్ రాత పరీక్ష



**కోవూరు, జనవరి22ప్రభాతవార్త** : పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 44 పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన పోలీస్ కా నిస్టేబుల్ రాత పరీక్షకు సంబంధించి 20952 మందికి గానూ 15378 మంది హాజరైనట్లు పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసు కోకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే అభ్యర్థులు కేవలం హాల్‌టికెట్, గుర్తింపు కార్డులు, పెన్నులు మాత్రమే తప్ప ఇతర ఎటువంటి వస్తువులను అనుమతించకుండా గట్టి చర్యలు తీసుకు న్నారు. అన్ని కేంద్రాల వద్ద ఉదయం 9 గంటలకే అభ్యర్థులు బారులు తీరారు. పరీక్షా కేంద్రాలకు సంబం ధించిన నోటీసు బోర్డుల వద్ద ఏయే రూముల్లో అభ్యర్థులు తమ నెంబర్లు కేటాయించారో తెలిసుకున్నారు. గంట ముందుగానే కేంద్రాల వద్దకు అభ్యర్థులు హాజరయ్యేలా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. మ ధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష రాసిన అభ్యర్థులను ఎవరినీ బయటకు పంపలేదు. కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల వద్ద, జెబీఆర్ ప్రభుత్వ పాఠశాల కేంద్రం వద్ద కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు వెంకటేశ్వరరావు, వాసులు గట్టి బందోబస్తు చేపట్టారు.

## రైతుల్లో మరింత అవగాహన పెంచేలా చర్యలు



**కోవూరు, జనవరి22ప్రభాతవార్త** : వ్యవసాయంలో వస్తున్న నూతన మార్పులపై రైతుల్లో మరింత అవగాహన పెంచేలా సింజెంటా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తగు చర్యలు తీసుకోవాలని పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలోని పొలాల్లో ఆదివారం ఆ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనిక మందులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కంపెనీ పైలెట్ ప్రాజెక్టుగా పొలాన్ని తీసుకుని అందులో డ్రోన్‌ల ద్వారా రసాయనిక మందులను పిచికారి చేయడం వంటి చర్యలు తీసుకుంటే అవి రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా కంపెనీ జిల్లా మేనేజర్ మాట్లాడుతూ వరి పంటలో తెగుళ్ల నివారణకు దిగుబడి పెంచేందుకు సింజెంటా తయారు చేస్తున్న రసాయనిక మందుల వలన ఉపయోగపడతాయని ఈ సందర్భంగా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పి. హరిరెడ్డి, ఎన్. హరి ప్రసాద్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి, ఎం. శ్రీనివాసులురెడ్డి, సెంతన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## జనసేనలో చేరిన ఇనమడుగు యువకులు



**కోవూరు, జనవరి22ప్రభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన 50 మంది యువకులు కోవూరు నియోజకవర్గ జనసేన పర్యవేక్షకులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో మండలాధ్యక్షుడు షేక్ అల్తాఫ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని పార్టీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సిటీ అధ్యక్షుడు డి. సుజయ్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రెసింగ్ కమిటీ సభ్యులు కె. వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు బాబి, పవన్ కుమార్, సంయుక్త కార్యదర్శి సతీస్‌కుమార్, మురళి, తన్మయ్, ఐటీ టీమ్ సభ్యులు దిలీప్‌కుమార్, విజయ్, కె. రాయల్, మాబాషా, తదితరులు ఉన్నారు.

## ఇళ్లు కాలిపోయిన గిరిజనులకు ఎన్‌టిఎఫ్ చేయూత

**నెల్లూరుటౌన్, జనవరి 22, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం సుభాన్‌నగర్, కొండయ్యతోపు గిరిజన కాలనీలో అర్థరాత్రి అగ్నిప్రమాదం కారణంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఆదివారం ఎన్‌టిఎఫ్ ఆధ్వర్యంలో చేయూత అందించిందని జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలుగు చారుముడి, కత్తి సుబ్బమ్మ ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నానని చెప్పారు. తన మిత్రులు సింగపూర్ నివాసం పోచారెడ్డి సురేష్, ఎన్‌టిఎఫ్ చైర్మన్ దాసరి పోలయ్యలకు సమాచారాన్ని వాట్సాప్ ద్వారా అందించామని పేర్కొన్నారు. వెంటనే స్పందించిన వారు ఆ బాధితులకు తన వంతుగా వంటపాత్ర సామానులు, రెండు నెలల సరిపడా నిత్యావసర సరుకులు అందించానన్నారు. బాధితులకు చేయూత అందించిన పోచారెడ్డి సురేష్‌రెడ్డి, సింగపూర్ కమ్యూనిటీ అసిస్టెంట్‌లకు ఎన్‌టిఎఫ్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం కార్యదర్శి లోకేసాయి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు



**కోవూరు, జనవరి22ప్రభాతవార్త** : కోవూరు మండలం జెబీఆర్ ఉన్నత పాఠశాల, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రాల వద్ద ఆదివారం జరిగిన కానిస్టేబుల్ రాత పరీక్షకు సంబంధించి కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, నెల్లూరు జిల్లా పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ సందీప్‌కుమార్‌లు ఉన్నారు.

## మూర్ఛ బ్రెయిన్‌స్ట్రోక్‌లకు ఉచిత వైద్య సేవలు



**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** మూర్ఛ, బ్రెయిన్‌స్ట్రోక్‌ల వ్యాధిగ్రస్తులకు వరం డాక్టర్ బిందు మీనన్ ఫౌండేషన్. ఇప్పటి వరకు ఆ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో దాదాపు బిందు మీనన్ 200 మంది వ్యాధిగ్ర స్తులకు ఉచితంగా వైద్య సేవలను అందించింది. ఆది వారం రామ్మూర్తినగర్‌లో ఉన్న ఆ ఫౌండేషన్ కార్యాలయంలో డాక్టర్ బిందుమీనన్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ ఆమె మాట్లాడుతూ తాను ఈ ఫౌం డేషన్‌ను 2013 ఆగస్టు 26వ తారీఖున ఏర్పాటు చేశా మన్నారు. అందులో భాగంగా 200 ఉచిత వైద్య శిబి రాలను కూడా నిర్వహించడమే కాకుండా ఎంతోమంది రోగులకు ఉచిత వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. దేశంలోనే ప్రప్రథమంగా న్యూరాలజీ అండ్ వీల్స్ ద్వారా 12వేల మందికి వైద్యసేవలు, మం దులను కూడా ఉచితంగా ఇచ్చామన్నారు. అదే విధంగా 352 హైపర్ టెన్షన్, 129 డయాబెటిస్, 138 స్ట్రోక్‌తోపాటు, 105 మూర్ఛ కేసులను కనుగొన్నామన్నారు. ఈ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిం చేం దుకు 210 కార్యక్రమాలు ఏర్పాటు చేసి సుమారు 35వేల మందికి అవగాహన కల్పించామని ఆమె వెల్లడిం చారు. న్యూరాలజీ క్యాంపులతోపాటు, 50కిపైగా ప్రగతి చారిటీ క్యాంపులను నిర్వహించి, న్యూరాలజీ ఆన్ వీల్స్ ద్వారా గ్రామాలను సందర్శిస్తూ అక్కడ మూర్ఛ, బ్రెయిన్‌స్ట్రోక్ వ్యాధులకు అవగాహన కల్పిస్తూ, అదే సమయంలో రోగులకు ఉచిత వైద్యం చేశామని వివరించారు. తమ ఫౌండేషన్ సేవలను ఇంకా విస్తృతం చేసి ఎవరు కూడా మూర్ఛ, బ్రెయిన్‌స్ట్రోక్‌ల బారినపడకుండా కాపాడాలనే ఈ ఫౌండేషన్ స్థాపించడం జరి గిందని పేర్కొన్నారు. తమ ఫౌండషన్ ద్వారా ఎంతోమందికి ఉచిత వైద్య సేవలందిస్తూ భవిష్యత్తులో కూడా దీనిని ఇలాగే కొనసాగిస్తామన్నారు.

## నేడు ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**నెల్లూరు జనవరి 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పంచాయతీరాజ్ శాఖామంత్రి నా రా.లోకేష్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సీనియర్ నాయకులు వేమిరె డ్డి.పట్టాభిరామిరెడ్డి వెల్లడించారు. ఆదివారం నగరంలోని టీడీపీ కా ర్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాల యంలో నేడు 23వ తేదీ ఉదయం 9గంటల 30 నిమిషాలకు కేకును కట్ చేసి, రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ జన్మదిన వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి, నారా వారి అభిమానులు పాల్గొని లోకేష్ పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయాలని పట్టాభిరామిరెడ్డి కోరారు.

## వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్‌ను కలిసిన ఎన్‌జీవో నాయకులు



**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు (డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) డావి.రామిరెడ్డి నగరానికి ఆదివారం వచ్చారు. ఏపీఎన్‌జీవో నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. దర్గామిట్టలోని హోటల్ మినర్వాలో డాక్టర్ రామిరెడ్డికి ఏపీఎన్‌జీవో సంఘం నాయకులు పచ్చటి మొక్కను అందచేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి.పెంచలరావు మాట్లాడుతూ వైద్యశాఖ ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నేప ల్లి.పెంచలరావు, నాయుడు.వెంకటస్వామి, అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయవర్మ, కోశాధికారి వెంకటేశ్వర్లు, నిర్వహణ కార్యదర్శి రామకృష్ణ, నాయకులు మధు, రామకృష్ణారెడ్డి, మార్కండేయులు, భూమా.శ్రీని వాసులు, షంషుద్ధీన్, జిల్లా మహిళా కన్వీనర్ అరుణ, నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సందీప్‌చక్రవర్తి, విద్యాసాగర్‌లు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంటు విజేతలకు బహుమతులు అందిస్తున్న సంధ్య



**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని 54వ డివిజను వెంకటేశ్వరపురంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నేత జహీర్ ఆదేశాల మేరకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటు విజేతలకు ఆదివారం కోటంరెడ్డి.సంధ్య బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువతలో క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందిచేందుకు ఆటల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. విజేతలకు ఆమె అభినందనలు తెలియచేశారు. అనంతరం ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కప్పిర.శ్రీనివాసులు, కువ్వారపు.బాలాజీ, మొయినుద్దీన్, పిట్టి.సత్యనాగేశ్వరరావు, పుట్ట.అజయ్‌కుమార్, కమ్మ.కళ్యాణి, కప్పిర.రేవతి, మానస, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం నేడు

**కోవూరు, జనవరి22ప్రభాతవార్త** : పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీ ప్రాంతంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమానికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరవుతు న్నారని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## యానాదులకు ఎమ్మెల్సీ ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వాలి



**నెల్లూరుటౌన్, జనవరి 22, ప్రభాతవార్త:** యానాదులకు ఎమ్మెల్సీ ఇవ్వడంతో పాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం నాయులు డిమాండ్ చేశారు. ఆదివారం నెల్లూరు నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో ఏపీ యానాదుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా మహాసభ జరిగింది. ఈ సభకు నెల్లూరు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు యానాది నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ మేరకు యానాదులకు ఎమ్మెల్సీ, ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యానాది కాలనీల్లో యానాదుల సమస్యలను తెలుసుకునేందుకు త్వరలో గిరిజన కాలనీల సందర్శన కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ మేకల శ్రీనివా స చక్రవర్తి, రాష్ట్ర అధ్యక్షులు కె.సి.పెంచలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాకాని వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆవులమడుగు కళావతి, అధికార ప్రతినిధి బాపట్ల బ్రహ్మయ్య, చేవూరు సుబ్బారావులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. జిల్లా గౌరవ సలహాదారులుగా చేవూరు సుబ్బారావు, జిల్లా చైర్మన్‌గా రాపూరు కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులుగా తిరివీధి సతీష్‌చంద్ర, ప్రధాన కార్యదర్శిగా రాపూరు మురళీ, కోశాధికారిగా యల్లంపల్లి రమేష్, మహిళా అధ్యక్షురాలిగా చెంబేటి ఉష, ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల రమ్య, మహిళా నగర అధ్యక్షులుగా కల్లూరు వరలక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా బండి యశోధను ఎన్నుకోవడమైనది.

## యువత క్రీడలలో మానసిక ఉల్లాసాన్ని,శారీరక దృఢత్వాన్ని పొందాలి



**ఇందుకూరుపేట జనవరి 22 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నందమూరి బసవ తారకంమెమోరియల్ అధ్యక్షులు జానాగిరిబాబు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవంఘనంగా జరిగింది. ఈ బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిధిగా కోవూరు టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పాల్గొని విజేతకు బహుమతి ప్రధానం చేశారు. విన్నర్స్ ఎన్‌ఆర్‌పిసి చెన్నై జట్టుకు 50 వేల రూపాయాలు,రన్నర్స్ బిహెచ్‌ఎస్ ఎక్స్‌పోర్టు జట్టుకు 25 వేల రూపాయాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జానాగిరిబాబు స్వర్గీయ ఎన్‌టిఆర్ సతీమణి నందమూరి బసవరామతారకం మెమోరియల్ స్ధాపించి 36 సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.యువతకు క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం, లభిస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో కూడా ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. నందమూరి బసవతారకం మెమోరియల్ అధ్యక్షులు జానాగిరి బాబు మాట్లాడుతు గత 36



సంవత్సరాల నుండి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ రావెళ్ల వీరేంద్రచౌదరి,తల్పగిరి రంగనాదస్వామి ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ మంచి కంటి సుధాకర్, ఎం మధు, చెముకుల కృష్ణ చైతన్య,మునగాల రంగారావు, లక్ష్మీనారాయణ, పొన్నిబోయిన చెంచు కిషోర్‌యాదవ్, భారీ స్ధాయిలోక్రీడాకారులు పాల్గోన్నారు.

## విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సైన్సు పోటీలు




**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతతోపాటు ప్రతిభను వెలికితీసేందుకే కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైన్సుక్విజ్ పోటీలను నిర్వహిస్తున్నారని ఐఎంఎ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బి.సతీష్, డాక్టర్ శ్రీధర్‌లు తెలిపారు. కావలి పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు వైజ్ఞానిక ప్రాంగణంలో ఆదివారం ఐఎంఎ 19వ సైన్సుక్విజ్ పోటీలు విజయవంతంగా జరిగాయి. ఈ పోటీలలో 25 పాఠశాలలకు చెందిన 8,9,10వ తరగతులు చదువుతున్న 200ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఉపాధ్యాయుడు అంజాద్ ఆలీని ఐఎంఎ ఘనంగా సత్కరిం చింది. గణిత ఉపాధ్యాయులు, మహేష్ తన ప్రాసతో విద్యార్థులను అలరించి ఉత్తేజపరిచారు. ఈ పోటీలలో క్విజ్ ఛైర్మన్‌గా డాక్టర్ పొల్లి గంగాధర్‌రెడ్డి, కోఆర్డినేటర్‌గా డాక్టర్ శ్రీరామ్ మనో హర్ బాబులు వ్యవహ రించారు. ఐఎంఎ డాక్టర్లు బెజవాడ రవికుమార్, వివి సుబ్బారావు, నళిని పద్మ, సుధీర్, విజయ భాస్కర్, నల్లూరి వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

